క్లుప్తంగా

వేదగిరిలో విశేషాభిషేకాలు



నెల్లూరు సిటీ: నరసింహకొండపై వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో విశేషాభిషేకాలను శనివారం నిర్వహించారు. చిన్న గరుడసేవ, గిరిప్రదక్షిణ తదితరాలను జరిపారు. ఉభయకర్తలుగా జీవన్ శేఖర్‌రెడ్డి కుటుంబసభ్యులు వ్యవహరించారు. ఈఓ గోపీ, ప్రధానార్చకుడు భాస్కరాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, అప్పలాచార్యులు, రాఘవాచార్యులు, మురళీధరాచార్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం



నెల్లూరు(బృందావనం): చైత్ర పౌర్ణమిని పురస్కరించుకొని మూలాపేటలోని శంకరమఠంలో గల కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి సన్నిధిలో చండీహోమాన్ని భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు. ఉభయకర్తలుగా ములుముడి సుబ్బరామయ్య దంపతులు వ్యవహరించారు. మఠం నిర్వాహకులు కొర్రపాటి నందకిశోర్, ఉషాకుమారి దంపతులు పర్యవేక్షించారు.

అయ్యప్పస్వామికి విశేష పూజలు



నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలో కొలువైన వెంకటేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్పస్వామికి విశేష పూజలను అయ్యప్ప సేవా భక్త బృంద ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అయ్యప్పస్వామిని విశేషంగా అలంకరించారు. భక్త బృంద అధ్యక్షుడు నల్లారెడ్డి గోపాల్‌రెడ్డి, సభ్యులు సుబ్బారెడ్డి, నాగరాజు, మల్లికార్జున, రఘురామిరెడ్డి, నరసింహారెడ్డి, నాగసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేతల నిరసన



నెల్లూరు(వీఆర్సీసెంటర్): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రాష్ట్రంలో అమలు చేయొద్దని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, నగర సహాయ కార్యదర్శి సిరాజ్ డిమాండ్ చేశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా గాంధీబొమ్మ సెంటర్ వద్ద నిరసనను సీపీఐ ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. నేతలు షానవాజ్, రమణయ్య, రామరాజు, సర్దార్, గౌస్, జియా, షబ్బీర్, అబ్దుల్ అజీజ్, ముక్తియార్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గరుడసేవ



నెల్లూరు సిటీ: పొట్టేపాళెంలోని కోదండరామ స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవను శనివారం నిర్వహించారు. పూజలకు జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఉభయకర్త రవీంద్రరెడ్డి, కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్‌యాదవ్, మదన్‌మోహన్‌రెడ్డి, రావు శ్రీనివాసరావు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దశలవారీ పోరాటాలకు సిద్ధం



మాట్లాడుతున్న ధనలక్ష్మి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఆశ వర్కర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె కాలంలో కుదుర్చుకున్న ఒప్పందాలపై జీఓను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ స్కీమ్‌ను ఏర్పాటు చేసి 20 ఏళ్లయిన సందర్భంగా నగరంలోని రామచంద్రారెడ్డి భవన్‌లో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సదస్సులో వీరు మాట్లాడారు. ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం మే 20న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెకు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. నేతలు లక్ష్మి, వసుంధర, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్‌బీ, రేణుక, రాజేశ్వరి, ధనమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వం ఆంజనేయుడి రథోత్సవం



నెల్లూరు(బృందావనం): సంతపేటలో ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని కనులపండువగా శనివారం నిర్వహించారు. విశేష పూజలందుకున్న ఆంజనేయుడు సర్వాలంకారశోభితంగా తీర్చిదిద్దిన రథంపై కొలువుదీరి భక్తులను కటాక్షించారు. తొలుత నిత్యహోమం, మహానివేదన, బలిహరణ, పుణ్యాహవచనం, స్వస్తివచనం, రథకుంభప్రోక్ష, రథ శాంతి పూజలను ఆలయ ప్రధానార్చకుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉభయకర్తగా గుర్రం ఈశ్వర్ వ్యవహరించారు. భక్తులకు శీతల పానీయాలు, మజ్జిగ, ప్రసాదాలను పలువురు పంపిణీ చేశారు. అన్నప్రసాద వితరణకు ఉభయ కర్తలుగా కోట రమేష్‌బాబు, శ్రీదేవి దంపతులు వ్యవహరించారు. శ్రీహనుమరామ సంకీర్తనల కార్యక్రమాన్ని విద్వాన్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో జరిపారు. దేవదాయ శాఖ జిల్లా అధికారి కోవూరు జనార్దన్‌రెడ్డి, వివిధ దేవస్థానాల ఈఓలు రమణారెడ్డి, తాతా శ్రీనివాసులు, కృష్ణప్రసాద్, రఘురామయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యారమ్స్ ర్యాంకింగ్ టోర్నీ ప్రారంభం



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని నెల్లూరు క్లబ్‌లో జిల్లా క్యారమ్స్ ర్యాంకింగ్ టోర్నీని శనివారం ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా ఏపీ ట్రాన్స్‌కో విశ్రాంత సూపరింటెండెంట్ ఇంజినీర్ శేషారెడ్డి, క్లబ్ సెక్రటరీ పొన్నపోలు సుధాకర్‌రెడ్డి, న్యాయవాది మలిరెడ్డి కోటారెడ్డి హాజరయ్యారు. క్లబ్ వైస్ ప్రెసిడెంట్ వీరేపల్లి అశోక్‌కుమార్, కోశాధికారి శ్రీహరిరెడ్డి, క్యారమ్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీమన్నారాయణ, శ్రీధర్ పాల్గొన్నారు.

ఫీవర్ సర్వే పరిశీలన



నెల్లూరు(అర్బన్): వేదాయపాళెం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని సప్తగిరి వీధిలో డెంగీ కేసు నమోదైన నేపథ్యంలో ఆ ప్రాంతంలో చేపట్టిన ఫీవర్ సర్వే, ఇండోర్ స్ప్రే పనులను జిల్లా మలేరియా నివారణాధికారి హుస్సేనమ్మ శనివారం తనిఖీ చేశారు. ఆయా వీధుల్లోని డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. డెంగీ కేసు నమోదైన ఇంటి ఆవరణాన్ని పర్యవేక్షించిన అనంతరం ఆమె మాట్లాడారు. మురుగు కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్‌ను వదలాలని సూచించారు.

వడ్డీ వ్యాపారంగా మారిన విద్యా వ్యవస్థ



మాట్లాడుతున్న ఆశ్రిత్‌రెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను వడ్డీ వ్యాపారంగా మార్చారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ జిల్లా అధ్యక్షుడు ఆశ్రిత్‌రెడ్డి విమర్శించారు. నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో శనివారం ఆయన మాట్లాడారు. తల్లిదండ్రుల ఆశలను కార్పొరేట్ విద్యాసంస్థలు బలహీనతగా మార్చుకొని అడ్డగోలుగా వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ పరిణామాలతో తల్లిదండ్రులు అప్పుల ఊబిలో కూరుకుపోయి మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అడ్డగోలుగా ఫీజుల వసూలును గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నియంత్రించిన అంశాన్ని గుర్తుచేశారు. సదరు జీఓను ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు ఫైనాన్స్ కంపెనీలతో కుమ్మక్కై సులభ వాయిదాల్లో ఫీజును చెల్లించొచ్చని చెప్తున్నాయని, దీనిపై 2.5 నుంచి మూడు శాతం వరకు వడ్డీని వసూలు చేసే దిగజారుడు సంస్కృతికి వెళ్లాయని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రముఖ విద్యాసంస్థ ఫీజుల వ్యవహారంలో ఫైనాన్సింగ్ విధానాన్ని ప్రోత్సహించడం బాధాకరమన్నారు.

దోమల మోతతో అవస్థ

నెల్లూరు రూరల్: దోమల మోతతో ప్రజలు అవస్థ పడుతున్నారని బీజేపీ నేత మిడతల రమేష్ పేర్కొన్నారు. మూలాపేటలోని పలు ప్రాంతాల్లో శనివారం పర్యటించిన ఆయన మాట్లాడారు. ఫాగింగ్ చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. బీసీ రుణాలను పారదర్శకంగా మంజూరు చేయాలని సూచించారు. పద్మ, శ్రావ్య, నాగవేణి, శిరీష, కుమార్, భాస్కర్, సుబ్బయ్య, నాగేంద్రసింగ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నెల్లూరు(బారకాసు): ఇంటర్ ఫలితాల్లో నగరంలోని మున్సిపల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో సుహార్తి 974, హేమంత్ 964, షమ్నాతమ్మీ 950, బైపీసీలో రమ్య 978, సౌమ్య 946, కల్పన 933 మార్కులను సాధించారు. జూనియర్ ఇంటర్‌లో ఆర్షియా 458, జయశ్రీ 453, హసీద్ 450, ఈశ్వర్ 446 మార్కులను పొందారు. వీరిని కమిషనర్ సూర్యతేజ శనివారం అభినందించారు.

విషుక్కణి దర్శనం రేపు

నెల్లూరు(బృందావనం): కేరళ సంప్రదాయ విషు పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని అయ్యప్ప దేవస్థానంలో స్వామివారు సోమవారం విషుక్కణి దర్శనమివ్వనున్నారని అయ్యప్ప సేవా సమాజ అధ్యక్షుడు గూడల శేషగిరిరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశేష పూజలను నిర్వహించనున్నామని, భక్తులు తరలిరావాలని కోరారు.

అంబేడ్కర్ జయంతి రేపు

నెల్లూరురూరల్: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ 134వ జయంత్యుత్సవాన్ని నగరంలో సోమవారం నిర్వహించనున్నామని కలెక్టర్ ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఉదయం తొమ్మిది గంటలకు పుష్పాలంకరణ.. మద్రాస్ బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ సాంఘిక బాలికల వసతిగృహంలో జయంతి వేడుకలను పది గంటలకు నిర్వహించనున్నామని ప్రకటించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు తదితరులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

15న పీఎం అప్రెంటిస్‌షిప్ మేళా

నెల్లూరు (టౌన్): వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర ఐటీఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళాను ఈ నెల 15వ తేదీ ఉదయం పది గంటలకు నిర్వహించనున్నామని ప్రిన్సిపల్ శ్రీధర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐలో ఉత్తీర్ణులైన వారు హాజరుకావొచ్చని, ఎంపికైన వారిని ఆయా పరిశ్రమల్లో చేర్పించి స్టయిపండ్‌ను ఇవ్వనున్నారని వివరించారు. ఆసక్తి గల వారు బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరుకావాలని కోరారు.

హనుమభక్త శోభాయాత్ర నేడు

నెల్లూరు(బృందావనం): హనుమభక్త శోభాయాత్ర బైక్ ర్యాలీని నగరంలో ఆదివారం నిర్వహించనున్నామని హిందూ చైతన్య వేదిక నేతలు కోడూరు జయరామ్, నాగశ్రీనివాస్, మహేష్, కాకు మురళీరెడ్డి, జిల్లా సహ సంయోజక్ సాయిశ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుంచి సాయంత్రం నాలుగు గంటలకు బయల్దేరనున్న ర్యాలీ వివిధ ప్రాంతాల మీదుగా సాగి తడికలబజార్‌లోని ఆరెస్సార్ ఉన్నత పాఠశాలలో ముగియనుందని చెప్పారు. ర్యాలీలో పాల్గొనాలనుకునే భక్తులకు స్టేడియంలో హనుమ జెండాలను ఉచితంగా అందజేయనున్నామని పేర్కొన్నారు.

శోభాయాత్రకు పటిష్ట భద్రత



రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న దామోదర్

నెల్లూరు(క్రైమ్): నగరంలో ఆదివారం నిర్వహించనున్న హనుమభక్త శోభాయాత్రకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామని ఇన్‌చార్జి ఎస్పీ దామోదర్ పేర్కొన్నారు. యాత్ర జరగనున్న ప్రాంతాలను పోలీస్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఏఎస్పీ సౌజన్య, నగర, ఎస్బీ డీఎస్పీలు సింధుప్రియ, శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్లు చిట్టెం కోటేశ్వరరావు, అన్వర్‌బాషా, దశరథరామారావు, రోశయ్య, వెంకటరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు నేడు

నగరంలో హనుమభక్త శోభాయాత్ర నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి అమల్లో ఉంటాయని నగర డీఎస్పీ సింధుప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్పగుడి వైపు నుంచి నగరంలోకి వచ్చే వాహనాలను నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి విగ్రహం నుంచి పొదలకూరు రోడ్డుకు దారి మళ్లించామని వివరించారు. యాత్ర ముగిసేంత వరకు ఇది అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

నెల్లూరు(క్రైమ్): రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కరెంటాఫీస్ సెంటర్ రైల్వే గేట్ సమీపంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మృతుడు సుమారు 40 నుంచి 45 ఏళ్ల వయస్సు కలిగి, పాచి రంగు టీషర్టు, నలుపు రంగు ప్యాంట్, ఎడమ చెవికి సిల్వర్ కలర్ పోగును ధరించి ఉన్నారు. సమాచారం అందుకున్న నెల్లూరు రైల్వే ఎస్సై హరిచందన ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. జీజీహెచ్ మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు.

గుండ్లపాళెంలో చోరీ

నెల్లూరు సిటీ: ఇంట్లోకి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి ఆరు సవర్ల బంగారాన్ని చోరీ చేసిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు.. నెల్లూరు రూరల్ మండలంలోని గుండ్లపాళెంలో నివాసం ఉంటున్న జనార్దన్ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో తన ఇంట్లోని బీరువాను తెరిచి చూడగా, ఆర్లు సవర్ల బంగారు ఆభరణాలు కనిపించలేదు. చోరీ ఎప్పుడు జరిగిందో ఆయన నిర్ధారించలేకపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నెల్లూరు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట స్థావరంపై దాడి

నెల్లూరు సిటీ: సౌత్‌రాజుపాళెం వద్ద నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై దాడులను నెల్లూరు రూరల్ పోలీసులు చేపట్టారు. పేకాటాడుతున్న పది మందిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.18,830 నగదు, పది సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

కారు ఢీకొని వాహనచోదకుడికి గాయాలు

నెల్లూరు(క్రైమ్): కారు ఢీకొనడంతో వాహనచోదకుడు తీవ్రంగా గాయపడిన ఘటనపై కేసును నార్త్ ట్రాఫిక్ పోలీసులు శనివారం నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. సౌత్‌రాజుపాళెంలో నివాసం ఉంటున్న శివయ్య తన బైక్‌పై నవాబుపేటలోని స్నేహితుడు రామారావు వద్దకు శుక్రవారం వెళ్లారు. అల్లీపురం రోడ్డు వైపు నుంచి జాతీయ రహదారిపైకి ఆయనతో కలిసి వెళ్తుండగా, కారు వేగంగా ఢీకొంది. ఘటనలో శివయ్య నడుముకు తీవ్రగాయం కాగా, రామారావు స్వల్పంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు ఆయన్ను చికిత్స నిమిత్తం చెన్నైలోని ఓ హాస్పిటల్‌కు తరలించారు. బాధితుడి కుమారుడు పవన్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేడుకగా ఆంజనేయుడి విజయోత్సవం

నెల్లూరు(బృందావనం): నగరంలోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఆంజనేయుడి విజయోత్సవాన్ని వేడుకగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశేషాలంకారంలో దర్శనమిచ్చారు. పరమేశ్వరినగర్‌లోని ఆలయ ప్రధానార్చకుడు బ్రహ్మజ్ఞాని రాఘవేంద్రగోపీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నెల్లూరు సిటీ: ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 47 మందికి రూ.47.84 లక్షల మేర సీఎం సహాయనిధి చెక్కులను రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అందజేశారు. సంతపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆత్మకూరులో జాబ్‌మేళాను ఈ నెలాఖరులో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

ఏసీ స్టేడియంలో వైద్య శిబిరం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వైద్య శిబిరాన్ని వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలను మెడికవర్ హాస్పిటల్ వైద్యుడు మనోహర్ తదితరులు జరిపారు. వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మేకల నరేంద్రరెడ్డి, అధ్యక్షుడు చింతల అమరేంద్రరెడ్డి, సెక్రటరీ పొన్నం రవిచంద్ర, ట్రెజరర్ గోపీనాథ్, వాకర్స్ ఇంటర్నేషనల్ 203 మాజీ గవర్నర్ రాఘవేంద్రశెట్టి, సుబ్బరామిరెడ్డి, రమేష్, సుబ్బరాజు, జయదేవ్, శేషగిరిరావు, ఖలీల్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

మెరిసిన విద్యాకుసుమాలు

ఎప్పుడెప్పుడానని ఎదురుచూసిన ఇంటర్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఇందులో నగరంలోని పలు కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు. వీరిని ఆయా విద్యాసంస్థల నిర్వాహకులు అభినందించి విజయోత్సవాలను నిర్వహించారు.

– నెల్లూరు(టౌన్)

'నారాయణ' హవా



ఇంటర్ ఫలితాల్లో నారాయణ జూనియర్ కళాశాలల విద్యార్థులు హవా సృష్టించారని విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో తస్వీర్, సాధన 992, బైపీసీలో భవ్య 992 మార్కులను సాధించారని వివరించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో దేదీవ్య, పావని, మనస్వి, భవ్యశ్రీ, గణేష్, కిరణ్‌తేజ, గణేశ్‌వర్ధన్, హారిక 466, బైపీసీలో అద్వైత్ కార్తికేయన్, మానస 435 మార్కులను సాధించారని తెలిపారు. కోర్ డీన్ జయకుమార్‌రాయుడు, డీన్లు వర్ధిని, మహేష్, రాజమహేష్‌రెడ్డి, శ్రీనివాస్, డీజీఎం మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

'వివేకానంద' సత్తా



వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కరస్పాండెంట్ రాధాకృష్ణ తెలిపారు. స్టోన్‌హౌస్‌పేట లోని జూనియర్ కళాశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రథమ సంవత్సర ఎంపీసీలో వినయ్‌తార్ 463, బైపీసీలో స్పందన 428, సీఈసీలో లక్ష్మి 446 మార్కులను సాధించారని చెప్పారు. ద్వితీయ సంవత్సర ఎంపీసీలో జననీ 981, బైపీసీలో సింధూర 978, సీఈసీలో మనస్విని 951 మార్కులను సాధించారని వెల్లడించారు. డైరెక్టర్లు విష్ణువర్ధన్, దినేష్‌వర్ధన్ పాల్గొన్నారు.

'విశ్వసాయి' ప్రభంజనం



విశ్వసాయి జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ కృష్ణమోహన్ పేర్కొన్నారు. నగరంలోని విశ్వసాయి జూనియర్ కళాశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం వారు మాట్లాడారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో హేమంతరాఘవ 466, విజిత, శివమోక్షజ్ఞ, హర్షసాయి, లిఖిత 465, జనార్దన్, నిషిత, ప్రదీప్, వెంకటప్రణయ్ 464 మార్కులను సాధించారని వివరించారు. బైపీసీలో సాధిక 436, వెంకటగ్రీష్మ, ధనుష్, సాయిమహిక, షల్లయిమా 435 మార్కులను సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ప్రీతిక, గ్రీష్మారెడ్డి 988, లిఖిత 987, ఆశ్రితా 986, బైపీసీలో ప్రియాంక 987, ఆయేషా 986, శ్రావ్యారెడ్డి, సమీర్, రిజ్వాన్, సంజనగ్రేస్, ఫర్హానా 985 మార్కులను సాధించారని వెల్లడించారు. కళాశాల చైర్‌పర్సన్ రుక్మిణి పాల్గొన్నారు.

'రత్నం' విజయదుందుభి



రత్నం జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారని విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు తెలిపారు. మాగుంట లేఅవుట్లోని కళాశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రథమ సంవత్సర ఎంపీసీలో వన్సికా, తేజేష్ 466, సాయి పర్ణిక, రవికిరణ్ 463, బైపీసీలో మాధురిసింగ్ 434, లతశ్రీ 433, ధీరజ్ 430 మార్కులను సాధించారని పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సర బైపీసీలో సుశ్రిత 989, జాహ్నవి 988, ఎంపీసీలో మునిసాయిరేవంత్ 987, సాయివర్షిల్‌రెడ్డి 985 మార్కులను సాధించారని చెప్పారు. ప్రిన్సిపల్ మనోజ్‌కుమార్, అకడమిక్ అడ్వైజర్ నరసయ్యనాయుడు పాల్గొన్నారు.

'కృష్ణచైతన్య' విజయభేరి



కృష్ణచైతన్య విద్యార్థులు విజయభేరి మోగించారని కళాశాల చైర్మన్ కృష్ణారెడ్డి, డైరెక్టర్ రాణాప్రమోద్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కళాశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం వారు మాట్లాడారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో యామిని 989, ఎంపీసీలో చరణ్‌రెడ్డి, శ్రావణి 988, యశస్విని, గుల్షానారా 987, పఠాన్ ఆయేషా, సుధాలాస్య, శశిరేఖ 986 మార్కులను సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో స్వాతి శ్రీనిధి 465, సోనియా 464, స్పందన, పవనకుమార్, వర్షిత, లక్ష్మి 463, ఎంఈసీలో కిరణ్‌కుమార్ 480, సీఈసీలో సుమన్‌సోలంకి 478 మార్కులను సాధించారని వివరించారు.

'ఆరెన్నార్' విజయబావుటా

ఆరెన్నార్ కళాశాల విద్యార్థులు విజయబావుటా ఎగురవేశారని కళాశాల చైర్మన్ రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను కళాశాలలో అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీలో గణేష్ 988, చందన, 986, మనోజ్‌రెడ్డి, దామిని, నిరంజన్‌రెడ్డి 985, రోహిణి, వెంకటరోహిత్, 984, సాయికీర్తన 982, వర్షిత 981 మార్కులను సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో హాసిని, స్వప్న 465, పోషిత, ప్రశాంత్, హారిక 463, లిఖిత, ఢిల్లీశ్వరి 462 మార్కులను సాధించారన్నారు. బైపీసీలో వర్షిత 433, ఉస్మాన్ 432, నవ్య 431, తనూషా 430 మార్కులను సాధించారని ప్రకటించారు.

'శ్రీచైతన్య' ప్రతిభ



శ్రీచైతన్య జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని డీన్ శ్రీరామ్ తెలిపారు. అన్నమయ్య సర్కిల్లోని కళాశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో మహమ్మద్ ఇమాన్ 466, తహీర్‌బాషా, సాహితి, సుస్మిత 465, వెంకటనేహా, షన్ను, సంజన 464, బైపీసీలో అర్ఫ్ అలీ, సంగీత 434, పుష్పిత 433 మార్కులను సాధించారని చెప్పారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో దీక్షిత, గణేష్, రాణి, హనుమంత్, బాలచందు 986, బైపీసీలో ప్రియాంక 983 మార్కులను సాధించారని తెలిపారు.

'రావూస్'లో అభినందన



రావూస్ జూనియర్ కళాశాల విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ కోటేశ్వరరావు, డైరెక్టర్ శివసాకేత్ అభినందించారు. నగరంలోని కళాశాలలో వారు మాట్లాడారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో హేమ 991, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో వెంకట వైష్ణవి 465 మార్కులను సాధించారన్నారు. ఎంఈసీలో శ్రావణి 487, బైపీసీలో ధనశ్రీ 432 మార్కులను సాధించారని వివరించారు.

'డీకేడబ్ల్యూ'లో..



డీకేడబ్ల్యూ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయం సాధించారని ప్రిన్సిపల్, ఆర్ఐఓ శ్రీనివాసులు తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో పల్లవిప్రియ 971, పుష్పాంజలి 961, హెచ్ఈసీలో కల్యాణి 932, అశ్విని 906 మార్కులను సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో లక్ష్మి 454, హఫీయాబేగం 453, బైపీసీలో సాదియా 425, మధుమిత 423, సీఈసీలో శ్రుతి 464, గౌరి 447 మార్కులను సాధించారని వెల్లడించారు.

'ఓవెల్' దరహాసం



ఓవెల్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని చైర్మన్ వేణు తెలిపారు. మాగుంట లేఅవుట్లోని కళాశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో నిహిత 990, అమృత్‌రాజ్ 986, పల్లవి 975, ఎంపీసీలో మోహన్‌ప్రియ 988, రెడ్డి రుష్మిత 987, కృష్ణవంశీ 984, సౌమ్యప్రసాద్, హనుమంత్‌ప్రసాద్ 983, యశ్వంత్, నాగపవిత్ర 981, అవినాష్ 980 మార్కులను సాధించారని వెల్లడించారు. జూనియర్ ఎంపీసీలో స్ఫూర్తిక 466, ఓంప్రకాష్‌రెడ్డి, శశాంక్‌చౌదరి, సాయిహర్షిణి 465, బైపీసీలో వెంకటేశ్వరరెడ్డి 434, వెంకటలక్ష్మి 432, రోహిన్‌సింగ్ 431 మార్కులను సాధించారన్నారు.

'ఆదిత్య'లో..



ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని కళాశాల డైరెక్టర్లు కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం వారు మాట్లాడారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో వంశీ 463, సోనియా 461, తనూజ, కుసుమ 460, బైపీసీలో సురేఖ 432, షణ్ముఖప్రియ 425, జాహ్నవి 418 మార్కులను సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో పెంచలగౌతమ్, వైష్ణవి 976, బైపీసీలో సల్మాభాను, భానుప్రకాష్ 908 మార్కులను సాధించారని వివరించారు.